February 2016 ఫిబ్రవరి 2016

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

SBISUHC — RIGHT IS MIGHT — RIGHT — DUTY

*Rights without duties make anarchy*
*Duties without rights make slavery*
- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## బ్యాంకుల్లో డిజిటైజేషన్ - పరిణామాలు

**ఖా**తాదారుని సార్వభౌమత్వాన్ని వాణిజ్య సంస్థలన్నీ ముక్తకంఠంతో అంగీకరిస్తున్న ప్రస్తుత తరుణంలో భారతదేశ బ్యాంకింగ్ రంగం డిజిటైజేషన్ దిశగా శీఘ్రగతిన చర్యలు తీసుకొంటోంది. సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ పూర్వరంగంలో బహుళజాతి కంపెనీలు భారతీయ మార్కెట్‌లో ప్రవేశించడానికి మార్గం సుగమమయింది. భారతీయ యువత ఆకర్షణీయమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సువిశాల ప్రపంచం నలుమూలలకూ పరుగులు తీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు డిజిటల్ సాధనాల ద్వారా నిర్వహించడం సర్వసాధారణవిషయంగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో ఇంకా సాంప్రదాయ పద్ధతుల్లోనే బ్యాంకింగ్ వ్యవహారాలు కొనసాగించడం భారతీయ బ్యాంకులకు కష్టంగా తయారైంది.

ఖాతాదారుల ఆకాంక్షలు, అవసరాలు నానాటికీ విస్తృతమౌతున్నాయి. సమాచార సాంకేతిక విజ్ఞానంలో అత్యంతవేగంగా నూతన ఆవిష్కరణలు చోటు చేసుకొంటున్నాయి. ఖాతాదారులను ఆకట్టుకోడానికి బహుళజాతిబ్యాంకింగ్ సంస్థలు అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వినూత్న సర్వీస్ మోడల్స్‌ను ప్రవేశపెడుతున్నాయి. భారతదేశంలో కొద్ది సంవత్సరాలక్రితమే చాలాబ్యాంకులు డిజిటల్ ప్రయాణాన్ని ప్రారంభించినప్పటికీ అంతర్జాతీయప్రమాణాలతో పోలిస్తే అవి బాగా వెనకబడి ఉన్నాయని అంగీకరించక తప్పదని, ఈ దిశలో ప్రయాణం మరింత వేగవంతం కావాలంటే ఖాతాదారుల అవసరాలపట్ల సానుకూలమైన మార్పు రావలసి వుందని బ్యాంకుల అభిప్రాయం. డిజిటైజేషన్ ప్రక్రియలో చిన్న చిన్న బ్యాకింగ్ సంస్థలు సత్వర నిర్ణయాలు తీసుకొని అవసరమైన మార్పులు స్వల్పవ్యవధిలో ప్రవేశపెట్టగలగడంతో తమ మార్కెట్ వాటాను పెంచుకోడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాయి. శాఖోపశాఖలుగా విస్తరించి అధిక సంఖ్యలో ఖాతాదారులకు సేవలందిస్తున్న భారతప్రభుత్వరంగ బ్యాంకులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక విజ్ఞానాన్ని సమకూర్చుకొని తమ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకొని నిర్ణీత లక్ష్యాలను చేరుకోవడానికి, ఖాతాదారుల విశ్వాసాన్ని పొందడానికి ఉపక్రమిస్తున్నాయి.

డిజిటల్ బ్యాంకింగ్‌ను అవసరం మేరకు అమలుచేయడంద్వారా ఖాతాదారులు గంటల తరబడి ఎదురుచూస్తూ విసుగుచెంది సిబ్బందితో వాదోపవాదాలకు దిగకుండా ఆర్థిక లావాదేవీలు అతితక్కువ వ్యవధిలో పూర్తవుతాయనే విశ్వాసం బ్యాంకులలో నెలకొని వుంది. నగదు, చెక్కులు, దరఖాస్తుఫారాలు, అకౌంట్ స్టేట్‌మెంట్స్, క్రెడిట్ మెమొరాండాలు లాంటి పద్ధతులస్థానంలో డిజిటైజేషన్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా ఖాతాదారులకు పలురకాలైన ప్రత్యామ్నాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. డిజిటల్ కార్యకలాపాలను కొనసాగించడానికి కావలసిన ప్లాట్‌ఫారాలను బ్యాంకులు ఏర్పాటు చేసుకుంటే ఇంటర్నెట్ ద్వారా ఎలక్ట్రానిక్ సాధనాలను వినియోగించి ఒక ఖాతానుంచి మరొక ఖాతాకు నగదుబదిలీ జరిగితే కరెన్సీని భౌతికరూపంలో వాడవలసిన అవసరాన్ని కనీసస్థాయికి కుదించవచ్చని బ్యాంకులు భావిస్తున్నాయి. ఇంటర్నెట్ సదుపాయాన్ని వాడుకోడానికయ్యే ఖర్చు కూడా క్రమేణా తగ్గుతూ మధ్యతరగతి వాళ్లకు కూడా అందుబాటులోకి రావాడంతో ఖాతాదారుడు ప్రపంచంలో ఏమూల ఉన్నా తన అకౌంట్ వ్యవహారాలను ఎలక్ట్రానిక్ సాధనాలద్వారా తానే నిర్వహించుకొనే అవకాశాలు లభిస్తాయి. డిజిటల్ బ్యాంకింగ్ అంటే కేవలం ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ లేదా కొత్త యాప్‌ను వాడడానికే పరిమితం కాకుండా మొత్తం బ్యాంకింగ్ సంస్థనే నిర్వహించడమనే కొత్త ప్రత్నామ్నాయ మార్గాన్ని ఆవిష్కరించింది. నూతన ఉత్పత్తుల రూపకల్పన, పంపిణీ, ఫ్రంట్ మరియు బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలు, మార్కెటింగ్ కమ్యూనికేషన్ తదితర రంగాలను కూడా డిజిటల్ సాంకేతిక విజ్ఞానం ప్రభావితం చేయబోతోంది.

**ఆలోచనలు కూడా మొక్కలలాంటివే....వాటిని నీరుపోసి పెంచాలి. లేకపోతే అవికూడా వాడిపోతాయి !**

స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్స్, కంప్యూటర్లు లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలే భవిష్యత్తులో బ్యాంకింగ్ పరికరాలుగా మారబోతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ల వినియోగం నానాటికీ సర్వసాధారణ విషయంగా మారుతోంది. భవిష్యత్తులో స్మార్ట్‌ఫోన్లే భారతదేశంలో ప్రాథమిక బ్యాంకింగ్ ఛానల్స్‌గా మారినా ఆశ్చర్యపోనవసరములేదని నిపుణులు భావిస్తున్నారు.

భారతదేశంలోని రెండు ప్రధాన బ్యాంకులు భారతీయస్టేట్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తమ డిజిటల్ వ్యూహానికి బాగా పదునుపెడ్తున్నాయి. ఇతర ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రయివేట్ బ్యాంకులు కూడా ఆదిశలో చర్యలు ప్రారంభించాయి. ICICI బ్యాంక్ నూతన పద్ధతులను ప్రవేశపెట్టడంద్వారా ఖాతాదారులను ఆకట్టుకోగలగడం వలననే అమ్మకాల ఉత్పాదకతను గణనీయంగా వృద్ధిచేసుకోగలిగిందనేది విశ్లేషకుల అభిప్రాయం.

డిజిటైజేషన్ అమలులో వివిధ బ్యాంకుల్లో వాటి పరిమాణాన్ని బట్టి భిన్నరకాలైన అవరోధాలు ఎదురౌతాయి. ఎక్కువ విభాగాలున్న బ్యాంకుల్లో అన్ని విభాగాల లక్ష్యాలను సమన్వయించి వాటిని సాంకేతిక విజ్ఞానంతో అనుసంధానం చేయడం కొంచెం కష్టం కావచ్చు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కూడా డిజిటైజేషన్‌కు ఒక అవరోధంగా తయారుకావచ్చు. పట్టణ ప్రాంతాల్లో చాలా బ్యాంకులు డిజిటైజేషన్ అమలుచేయగలిగినా గ్రామీణ ప్రాంతాల్లో అదంత సులభంకాకపోవచ్చు. గ్రామీణ పేదలకు కూడా బ్యాంకింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకరావాలన్న లక్ష్యసాధనలో ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలన్న విషయాన్ని బ్యాంకులు నిశితంగా పరిశీలించవలసి ఉంది.

బ్యాంకింగ్ కార్యకలాపాలను డిజిటైజ్ చేయడం ద్వారా, డిజిటల్ ఛానల్‌నే ప్రొడక్టుల అమ్మకాలకు వినియోగించడంద్వారా, బ్యాంకులు నిర్వహణా వ్యయాలను తగ్గించుకోవాలని మరియు లాభదాయకతను కూడా గణనీయంగా మెరుగుపరచుకొవాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నాయి. హాకర్ల బారినుండి ఖాతాదారులకు రక్షణ కల్పించడంకోసం పాస్‌వర్డ్ స్థానంలో వాయిస్ బయోమెట్రిక్స్, వేలిముద్రలు, ఐరిస్ స్కాన్స్ లాంటి ఇతర వసతులు కూడా త్వరలో అందుబాటులోకి రానున్నాయి.

మొత్తం మీద డిజిటైజేషన్ విషయంలో భారతీయబ్యాంకులు సాధించింది గోరంతైతే సాధించవలసింది కొండంత ఉందని చెప్పవచ్చు.

## తిరుపతి మరియు అనంతపురంలో డయాగ్నస్టిక్ సెంటర్

మన యూనియన్ మేనేజ్‌మెంట్‌తో చేసిన సంప్రదింపుల కనుగుణంగా స్టాఫ్ వెల్ఫేర్ యాక్టివిటీలో భాగంగా, 29 రకాల ఫ్యాథాలజీ, ఎక్స్‌రే మొదలగు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొనేందుకు వీలుగా తిరుపతిలో ది అపోలో క్లినిక్ మరియు అనంతపురంలో సత్యం దయాగ్నస్టిక్స్ వారితో బ్యాంకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

ఈ ఒప్పందంతో బ్యాంకు ఉద్యోగులకు మరియు రిటైర్ అయిన ఉద్యోగులకు లభ్యమయ్యే ఫ్యాథలాజికల్ మరియు రేడియోలాజికల్ పరీక్షల పట్టిక పొందుపరుస్తున్నాము.

| Sl.No. | Name of the Test |
|---|---|
| 1. | Blood CBC (Complete Blood Count) |
| 2. | ESR |
| 3. | Urine Routine |
| 4. | Stool Routine |
| 5. | Blood Sugar with Urine Sugar (fasting)<br>Blood Sugar with Post Prandial |
| 6. | Serum Cholesterol |
| 7. | Blood Urea/NPN |
| 8. | Serum Creatinine |
| 9. | Blood Film for Malarial Parasites |
| 10. | Serum Bilirubin |
| 11. | S.G.P.T. |
| 12. | All types of routine X-rays<br>(may be calculated as per plate for convenience) |
| 13. | S.G.O.T. |
| 14. | Serum Alkaline Phosphates |
| 15. | Sputum for A.F.B. |
| 16. | Tuberculine test for TB |
| 17. | Blood Grouping |
| 18. | Bleeding time and Clotting time |
| 19. | Routine culture for Blood/Urine/Stool/Throatswab/<br>pus and Antibiotic sensitivity test. |
| 20. | ECG |
| 21. | Sonographic Test - Single Part / Multiple Part |
| 22. | Prothrombin Time Test |
| 23. | Widal Test |
| 24. | Uric Acid Test |
| 25. | G-6-P-D |
| 26. | Lipid Profile |
| 27. | T3T4TSH |
| 28. | Glycosaluted (Hb1AC) |
| 29. | Digital X-ray |

పై సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా మన తిరుపతి మరియు అనంతపురం ప్రాంత సభ్యులను (వారి కుటుంబ సభ్యుల కొరకు కూడా) మరియు రిటైర్ అయిన ఉద్యోగులను కోరుతున్నాము.

జీవితంలో ముందడుగు వేయడానికి సహకరించేవి - అవసరం, ఆసక్తి.

# అరకులో యూనియన్ సామాజిక సేవా కార్యక్రమము







**స**భ్యుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే కాకుండ సమాజ సేవకు కూడ ముందు ఉంటున్న మన యూనియన్ విశాఖపట్నం మాడ్యూలు ఆధ్వర్యంలో అరకులో "యూనియన్ సోషల్ రెస్పాన్సబిలిటి" అనే నినాదంతో జనవరి 25న నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రములో ఉంటున్న పేద పిల్లలకు దుప్పట్లు, స్కూల్ బ్యాగులు, స్టీల్ కంచాలు, గ్లాసులు, రెండు సీలింగ్ ఫ్యానులు, నీళ్ళ ట్యాంకులను మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎం.వి.మురళి మరియు ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్ శర్మ అందించారు.

ఈ సేవా కార్యక్రమంలో మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎం.వి.మురళి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా అవుతారు అని పిల్లలు చక్కగా విద్యాబుద్దులు నేర్చుకొని వివిధ రంగాలలో స్థిరపడాలని, వారు తిరిగి సమాజంపట్ల బాధ్యత వహించి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ఇటువంటి సేవాకార్యక్రమాలకు ఎల్లప్పుడూ మన యూనియన్ సభ్యులు ముందుంటారని తెలిపారు.

మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ మాట్లాడుతూ, యూనియన్ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలకు ముందు ఉంటారని, గత సంవత్సరంలో విశాఖలో సంభవించిన హుద్ హుద్ తుఫాను వల్ల ఆంధ్రయూనివర్శిటీలో పాఠశాల భవనాలు పూర్తిగా పాడైపోయిన సందర్భంలో యూనియన్ సభ్యులు స్పందించి ఆ పాఠశాల భవనాల నిర్మాణాన్ని చేపట్టారని, అదేవిధంగా ఈరోజు చేస్తున్న ఈ కార్యక్రమంలో పేదపిల్లలకు నవజీవన్ సేవా కేంద్రము ద్వారా వారికి అవసరమయ్యే వస్తువులను అందించడం చాలా తృప్తిని ఇచ్చిందని ఇటువంటి సేవా కార్యక్రమాలను ఒక సోషల్ రెస్పాంన్సబిలిటీగా సభ్యులు భావించి ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొనాలని సూచించారు.



అరకులో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన విశాఖ మాడ్యూలు డి.జి.ఎస్. కా॥ ఎన్. సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్, కా॥వి. శ్రీనివాస్, ఎ.జి.ఎస్.లు, కా॥ఎ.సుష్మ, కా॥ఆర్.నరేంద్ర కుమార్‌లకు ఈ కార్యక్రమానికి తోడ్పడిన అరకువాలీ బ్రాంచీ లోకల్ సెక్రటరీ కా॥ సంతోష్ మరియు ఆ బ్రాంచి సభ్యులకు ప్రధాన కార్యదర్శి అభినందనలు తెలిపారు.





## సభలు – సమావేశాలు

### రీజనల్ కాన్ఫరెన్స్ – వరంగల్ రీజియన్




హైదరాబాదు–2 మాడ్యూలు, వరంగల్ రీజియన్–రీజనల్ కాన్ఫరెన్స్‌ను 2015 నవంబరు 1న వైస్ ప్రెసిడెంట్ (హైదరాబాదు–2) కా॥బి.దీనదయాళ్ పదవీ విరమణ సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు చేసారు.

ఈ సభలో మన యూనియన్ అధ్యక్షులు కా॥యం.వి.మురళి ప్రసంగిస్తూ సభ్యునిగా , కార్యకర్తగా, స్థానిక కార్యదర్శిగా, రీజనల్ సెక్రటరీగా మరియు యూనియన్ ఉపాధ్యక్షుడిగా ఎదిగినప్పటికీ పదవులతో వచ్చే హంగు, ఆర్భాటం తలకు ఎక్కించుకోకుండా బ్యాంకులో చేరిన నాటినుంచి పదవీ విరమణ చేసే వరకు ఒకే విధంగా ఉంటూ నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ అందరికి ఆదర్శంగా నిలిచి, పేరుకు తగ్గట్టుగా దీనులపాలిట సహాయకారిగా కా॥ దీనదయాళ్ తన విధులను నిర్వహించారని తెలిపారు. సభ్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన కా॥ దీనదయాళ్ రిటైర్మెంటు సందర్భంగా అధిక సంఖ్యలో విశ్రాంత అధికారులు, ప్రస్తుత మరియు విశ్రాంత యూనియన్ కార్యవర్గ సభ్యులు హాజరు కావడం ఆయన అందరిపై చూపిన ప్రేమానురాగాలకు, ఆదరణకు, గౌరవానికి ప్రతీక అని కా॥ దీనదయాళ్ చేసిన సేవలను కొనియాడారు. అవసరమైనప్పుడు తన వ్యవహార శైలిని మార్చుకొని యాజమాన్యంతో గట్టిగా మాట్లాడే స్వభావంగల నాయకుడని తెలుపుతూ కా॥దీనదయాళ్ పదవీ విరమణ సందర్భంగా ఆయన రిటైర్మెంట్ జీవితం ప్రశాంతంగా, సుఖమయంగా, ఆరోగ్యకరంగా ఉండాలని కా॥మురళి శుభాకాంక్షలు తెలియచేశారు.

మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ మాట్లాడుతూ హంగు, ఆర్భాటం లేకుండా నిరాడంబరంగా ఉండే వ్యక్తి కా॥ దీనదయాళ్ అని యూనియన్ పిలుపు ఇచ్చే ఎలాంటి కార్యాచరణనైన, తూచ తప్పకుండా పాటించే వ్యక్తి అని సమావేశాల్లో చర్చోపచర్చలు సాగుచున్న సమయంలో ఉన్న గంభీరత్వాన్ని పారద్రోలుతూ తన ప్రసంగం ద్వారా ఒక్కసారిగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకు వస్తారని తెలిపారు. సభ్యుడినైనా, నాయకుడినైనా, బ్యాంకు ఖాతాదారుడినైనా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా, అదే గౌరవముతో సంభోధించే వ్యక్తిత్వముగల వ్యక్తి అని సభ్యుల సమస్యలను నాయకత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఏదో ఒక విధంగా సమస్యను పరిష్కరించబడానికి తనవంతు కృషి చేసేవారని చెప్పారు. 'కుదరదు', 'వీలుకాదు', 'సాధ్యంకాదు' అని చెప్పినాసరే తన వంతు కర్తవ్యంగా తిరిగి వెళ్ళే సమయంలో మరొకసారి ఆలోచించండి, ప్రయత్నించండి అని సాదరంగా నమస్కార పూర్వకంగా సభ్యుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తారని కా॥దీనయదాళ్‌ను "Perfect Gentleman" గా కా॥శర్మ కొనియాడారు. ఆయన పదవీ విరమణ ద్వారా ఏర్పడిన వెలితిని పూరించడం, చాలా కష్టమైన విషయమైనప్పటికి, ఈ రీజియన్‌లో పనిచేసే సభ్యులు కా॥దీనదయాళ్ గారి వ్యక్తిత్వాన్ని ఆచరణలో పెట్టి యూనియన్ పటిష్టతకు పాటుపడాలని తెలియజేశారు. ఆయనకు పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియచేస్తూ, వారి జీవితం సుఖ సంతోషాలతో ఆరోగ్యవంతంగా వుండాలని కా॥శర్మ ఆకాంక్షించారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న వరంగల్ రీజియన్ రీజనల్ మేనేజరు శ్రీ కె.వి.మారుతిరావుగారు మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి మరియు ఉద్యోగుల సంక్షేమముకోసము యూనియన్ నిర్వహిస్తున్న పాత్రను అభినందిస్తూ కా॥దీనదయాళ్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ సందర్భంగా కా॥దీనదయాళ్ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేయడం గర్వంగా ఉందని అలాగే కార్మిక సంఘాలలో ఆణి



ముత్యమైన మన యూనియన్‌లో కార్యవర్గసభ్యునిగా సేవలందించే అవకాశాన్ని కల్పించిన యూనియన్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియ చేశారు. ఆయన ఈ స్థాయిలో ఉండటానికి కారణం యూనియన్ చలవ మాత్రమే అని తెలిపారు. బ్యాంకు మరియు యూనియన్ కార్యకలాపాలలో ఆయనకు సహకరించిన వారికి, ఇంతటి ఘనమైన పదవీ విరమణ సభను ఏర్పాటు చేసిన వారికి సభకు విచ్చేసిన నాయకులకు, ఇంతటి గౌరవాన్ని అందించిన వరంగల్ రీజియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

హైదరాబాదు మాడ్యూలు-1 ఉపాధ్యక్షులు కా॥కె.జగన్నాథరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో యూనియన్ హెడ్ క్వార్టర్సు డి.జి.ఎస్.కా॥ఎన్.రాధాకృష్ణన్, ట్రెజరర్ కా॥కె.మురళీకృష్ణ, యూనియన్ ఉపాధ్యక్షులు కా॥వి.వెంకటేశ్వర్లు, (తిరుపతి మాడ్యూలు), కా॥వి.శ్రీనివాస్ (విశాఖపట్నం మాడ్యూలు), ఉపప్రధాన కార్యదర్శులు కా॥కె.శ్రీనివాసుడు (హైదరాబాదు-1 మాడ్యూలు), కా॥ఆర్.శ్రీరామ్ (హైదరాబాదు-2 మాడ్యూలు), కా॥పి.ఎల్.ప్రకాష్ (విజయవాడ మాడ్యూలు), కా॥ఎన్.సాంబశివరావు (విశాఖపట్నం మాడ్యూలు) సహాయ కార్యదర్శులు కా॥కె.శ్రీనివాసశర్మ, కా॥కె.వేణుగోపాల్, కా॥ఎం.జనార్ధనచారి, కా॥ఎం.రాధేశ్యామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥సి.సంధ్య, కా॥సంజయ్ సింఘ్ చౌహాన్, కా॥ఎ.ఉప్పలయ్య, కా॥టి.శ్రీనివాస్, రీజనల్ సెక్రటరీలు కా॥జి.రాధాకిషన్, కా॥అబ్దుల్ సత్తార్, కా॥షేక్ కాలేషా, కా॥కె.ఎస్.నందన్, కా॥ఎం.వేంకటేశ్వర్లు, హైదరాబాదు క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు కా॥బి.ప్రకాష్‌లు పాల్గొన్నారు.

దాదాపు నాలుగువందలమంది సభ్యులు పాల్గొన్న ఈ సమావేశానికి తగిన రీతిలో ఏర్పాట్లు చేసిన రీజనల్ సెక్రటరీ కా॥అబ్దుల్ సత్తార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కా॥ఎ.ఉప్పలయ్య మరియు వరంగల్ యూనిట్ల సభ్యులను అందరు అభినందించారు.



## RBI FINDS FLAWS IN BANKS' SALE OF THIRD-PARTY PRODUCTS

***Lack of trained staff, no system for recording complaints are among 'failings'***

Incognito visits by RBI officials at branches of private and public sector banks have revealed 'failings' in the marketing/cross-selling of third party products such as insurance and mutual funds.

This has prompted banks to review the system of third-party product sales and apply better care and due diligence while dealing with them, sources told BusinessLine.

**Terms not explained**

For instance, the RBI inspectors could not verify whether detailed terms and conditions of the insurance policy and charges were properly explained to customers at many of the bank branches.

At a few others, the premium for the policy was found to have been debited to customer accounts without the written mandate of the customer.

Also, a majority of the branches did not inform customers about the availability of similar products from other service providers, the inspections revealed.

In a few banks, cross-selling of the third-party product was made mandatory as part of the terms and conditions of their own product.

Many branches did not give customers the option to buy products from other service providers. They insisted on insurance cover from companies with whom the banks have a tie-up.

**No complaints record**

A few branches entertained complaints from customers with respect to forced selling/mis-selling of third-party products but most do not have the appropriate mechanism to capture such complaints.

Many of them did not have a separate system for recording such complaints.

The RBI inspection revealed that there was no qualified/trained staff to market insurance products in some branches. No record of business sourced on account of third parties was being maintained.

Bank branches are also not taking any specific due diligence on the needs and capabilities of the customer, much less recording it. No record of due diligence reports was available at most branches.

Some branches did not care to match the suitability and appropriateness of the products to the requirements/profile of the customer. The objective of sales appeared to have been achievement of targets and nothing more.

*Courtesy :* **Business Line**

## గుంటూరు రీజియన్-1 రీజనల్ కమిటీ మీటింగ్




SBISUHC గుంటూరు మాడ్యులు, గుంటూరు రీజియన్-1 రీజనల్ కమిటీ మీటింగ్ గుంటూరులో 31.01.2016 న అత్యంత ఉల్లాసభరితంగా జరిగింది. దాదాపు 200 మంది సభ్యులు హాజరై జయప్రదం చేశారు. ఈ సమావేశానికి గుంటూరు మాడ్యుల్ ఉపాధ్యక్షులు కా౹౹ఎమ్.క్రిష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా గుంటూరు మాడ్యుల్ డిప్యూటి జనరల్ సెక్రటరీ కా౹౹పి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి గుంటూరు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

కా౹౹పి.ప్రసాద్ సమావేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రస్తుత బ్యాంకింగ్ రంగంలోని మార్పులు, మేనేజ్‌మెంట్ యొక్క వైఖరి మరియు నూతన సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి క్షుణ్ణంగా తెలియచేశారు. సమావేశానికి హాజరైన కార్యవర్గ సభ్యులు ఎ.జి.ఎస్.కా౹౹ఎన్.శ్రీనివాసాచార్యులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కా౹౹సుభాషిణమ్మ మరియు రీజనల్ సెక్రటరీలు కా౹౹విజయ్ మోహన్, కా౹౹కె.వెంకటేశ్వరరావు, కా౹౹సుధాకర్‌రావు, కా౹౹పి.వెంకటేశ్వరరావు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

రీజియన్‌లోని అన్ని యూనిట్‌ల లోకల్ సెక్రటరీలు ఉత్సాహంగా డెలిగేట్ సెషన్‌లో పాల్గొని సమస్యలు ప్రస్తావించారు. మాడ్యుల్ డి.జి.ఎస్.కా౹౹పి.ప్రసాద్ సభ్యుల సమస్యలకు పరిష్కారాలను సూచించారు.

గుంటూరు యూనిట్ లోకల్ సెక్రటరీ కా౹౹రంగసాయి వందన సమర్పణతో ఈ కార్యక్రమము దిగ్విజయముగా ముగిసినది.

## రీజనల్ కమిటీ మీటింగు కర్నూలు రీజియన్




కర్నూలు రీజియన్ రీజనల్ కమిటీ మీటింగు 7.2.2016వ తేదీన కర్నూలు మెయిన్ బ్రాంచిలో మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా౹౹వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి కర్నూలు చుట్టుప్రక్కల బ్రాంచిలనుంచి లోకల్ సెక్రటరీలు మరియు సభ్యులు పెద్ద ఎత్తున హాజరయినారు. ఈ సమావేశంలో లోకల్‌సెక్రటరీలు లేవనెత్తిన సందేహాలను, సమస్యలను నివృత్తి చేస్తూ సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రీజనల్ సెక్రటరీ కా౹౹విద్యాసాగర్ మరియు వైస్ ప్రెసిడెంట్ కా౹౹వెంకటేశ్వర్లు విపులంగా వివరించారు. ఈ సమావేశంలో మన యూనియన్ స్థాయికి తగ్గట్టుగా మార్చి 6వ తేదీన రీజనల్ కాన్ఫరెన్స్ జరపాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

### విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| షఫి అహ్మద్, | L.H.O. హైదరాబాదు. | 5,116/- |
| వై. మీనాక్షీ పద్మావతి, | కొత్తపేట, విజయవాడ. | 3,001/- |
| పి. శ్యాంప్రసాద్, | కైకలూరు, ఏ.డి.బి. | 2,116/- |
| బి. మహేశ్వరరెడ్డి, | జొన్నలగడ్డ. | 2,116/- |
| ఎల్. రాంబాబు, | ఎల్.సి.పి.సి. విజయవాడ. | 1,116/- |
| జె. రజినీకాంత్, | కొత్తపేట, విజయవాడ. | 1,116/- |
| ఎస్.కె.ఎం.డి. రోషన్, | నిడదవోలు | 1,116/- |
| ఎం. సంతోష్‌కుమార్, | మహబూబాబాద్. | 1,116/- |
| వి.వి.ఎస్. ప్రసాద్, | L.H.O., హైదరాబాదు. | 1,116/- |
| పి. శాంతకుమార్, | ఆసిఫాబాద్. | 1,016/- |
| ఎం. కిషోర్ కుమార్, | మైలవరం | 516/- |
| బి. ప్రవీణ్ కుమార్, | త్రివేణి కాంప్లెక్స్ | 508/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

**ఎవరైనా తాము చేస్తున్న పనిని ప్రేమించాలి. అపుడు ఎటువంటి కష్టమైన పనైనా సరే సృజనాత్మక స్థాయికి చేరుతుంది.**

## TOO MUCH TELEVISION COULD LEAD TO A HIGHER BODY MASS INDEX

According to a study, the more hours people in their 30s spend watching television each day, the higher the likelihood that they will have a greater body mass index and bigger waist circumference five years later, a 15-year study has found. This association did not hold for people in their middle age, indicating that young adulthood is an important time to intervene and promote less television viewing.

The study found that television viewing was associated with subsequent obesity for young adults, but not for the middle aged. This suggests that middle aged adults may differ from young adults in how they respond to the influence of TV viewing. The researchers analysed data from adults, for 15 years starting in 1990, the participants reported their television viewing habits and had their waist circumference measured and their body mass index (a measure of weight and height that can indicate obesity) calculated every five years.The more time participants spent watching television when they were approximately 30 years old, the more likely they were to be obese five years later, compared to their peers who spent less time in front of the television. The researchers suspect many potential reasons for the association, including that young adults may be more likely to snack during television viewing and consume unhealthy food due to their greater susceptibility to the seduction of junk food advertising on television. The researchers found that participants were more likely to eat healthier foods as they aged.

## BANK UPDATES

- RBI has decided to extend the date for exchanging the pre -2005 banknotes to June 30,2016 only at identified bank branches (Currency Chest branches) and issue offices of RBI.
- As per the recent CBDT notifications, the procedure for new Form 15G and Form 15H has been revised.
- Mobile Wallet -State Bank Buddy: A new incentivisation Campaign "Hello Buddy" has been launched for Staff Members from 01.02.2016 to 15.03.2016.
- SGD and CAD are the new currencies available under 'fxout' for outward remittances.
- In order to increase our share in education loans for studies abroad category,a new EL Scheme:SBI GLOBAL ED-VANTAGE, for studies abroad with enhanced loan limit has been launched.
- KYC: ENSURING GENUINENESS OF VOTER ID CARD: After the launch of National Voters' Service Portal, genuineness of a voter ID card can be ascertained by visiting http://electoralsearch.in/
- Standard Operating Procedure (SOP) for review of NPAs/AUCAs based on existing instructions of the Bank has been prepared.
- It has been decided by the competent Authority that Pre-sanction and Post-sanction inspection of all PBBU loan products should be done on digital platform i.e. through an application based Tablet.

## FASCINATING FACTS

- The Dead Sea is actually an inland lake
- There are no rivers in Saudi Arabia
- The largest exporter of sugar is Cuba
- Dirty snow melts quicker than clean snow
- 1 gigayear = 1,000,000,000,000 years
- The water in the Dead Sea is so salty that its easier to float than sink
- Rio de Janeiro translates to river of January
- The Moons diameter is 3,476km
- New York's Central Park was opened in 1876
- The subject of the first printed book in England was about chess
- Old English word 'juke' meaning dancing lends its name to the juke box
- EMI awards stands for 'Electrical and Musical Instruments'
- The most sung song is happy birthday
- The first rugby club was formed in 1843
- The most common injury in ten pin bowling is a sore thumb
- The yo-yo was originally used as a weapon for hunting in the Philippines
- Blonde beards grow faster than darker beards
- When recognising a persons face you use the right side of your brain
- On average you blink 25,000 times a day
- Men have 10% more red blood cells than women
- You have fewer muscles than a caterpillar
- New Zealands first hospital was opened in 1843

అధః పాతాళానికి తొక్కేలా ఉండే మీ ఆలోచనలకు భయపడకండి. ఆ శక్తినంతటినీ ఆకాశానికి ఎదిగేందుకు వాడుకోండి.

## e-CIRCULARS ISSUED DURING JANUARY - 2016

STAFF:: MISCELLANEOUS BRINGING POLITICAL OR OUTSIDE INFLUENCE
CDO/P&HRD-IR/83/2015 - 16 DATED 6/1/2016

WITHDRAWAL OF ALL OLD SERIES OF BANKNOTES ISSUED PRIOR TO 2005
NBG/BOD-BO/73/2015 - 16 DATED 7/1/2016

PRADHAN MANTRI JEEVAN JYOTI BIMA YOJANA (PMJJBY) PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA (PMSBY) EXTENSION IN ENROLMENT PERIOD
RABG/RB-MCFI-MCFI/9/2015 - 16 DATED 7/1/2016

PADHO PARDESH SCHEME OF INTEREST SUBSIDY ON EDUCATION LOANS FOR OVERSEAS STUDIES FOR STUDENTS BELONGING TO MINORITY COMMUNITIES SUBMISSION OF CLAIMS FOR FY 2015-16 (JUNE, SEPTEMBER & DECEMBER QUARTERS
NBG/PBU/PL-INTRST SB/55/2015 - 16 DATED 7/1/2016

DISCRETIONARY POWERS TO OFFER CONCESSIONS IN INTEREST RATES AND SERVICE CHARGES
CCO/CPPD-ADV/145/2015 - 16 DATED 7/1/2016

NATIONAL AUTOMATED CLEARING HOUSE (NACH) MIGRATION OF RECS CLEARING HOUSES TO NACH: CENTRE-WISE MIGRATION PLAN OF ECS DEBITS
NBG/AGNYBKG-NACH/8/2015 - 16 DATED 8/1/2016

SME BUSINESS UNIT: MOU WITH TATA PROJECTS LTD.(TPL) SOCIAL ENTREPRENEURSHIP FOR PROVIDING SAFE DRINKING WATER TO THE COMMUNITY
NBG/SMEBU-SME ADVANC/56/2015 - 16 DATED 8/1/2016

AGRI BUSINESS: POULTRY ACTIVITY EXTENSION OF CONCESSIONAL RATE OF INTEREST
NBG/ABUAC&IR-AGRIBU/13/2015 - 16 DATED 8/1/2016

GROUP MEDICLAIM POLICIES FOR SBI RETIREES - CLARIFICATION
CDO/P&HRD-PPFG/84/2015 - 16 DATED 8/1/2016

STANDARD OPERATING PROCEDURE (SOP) FOR SANCTION OF LOANS (INCLUDING TAKEOVER OF LOANS)
NBG/SMEBU-SME ADVANC/58/2015 - 16 DATED 13/01/2016

REVISION IN PROCESSING FEE ON HOME LOANS & HOME TOP-UP LOANS
NBG/RE,H&HD-HL/37/2015 - 16 DATED 15/01/2016

TDS ON SALARIES OF EMPLOYEES FINANCIAL YEAR 2015-16 (ASSESSTMENT YEAR 2016-17)
CDO/P&HRD-PM/85/2015 - 16 DATED 16/01/2016


NRI SERVICES: ACTIVATION OF DEBIT CARD THROUGH INB FOR NRI CUSTOMERS
NBG/PBBU/NRI-GEN/53/2015 - 16 DATED 22/01/2016

10TH BIPARTITE SETTLEMENTCLARIFICATION
CDO/P&HRD-IR/87/2015 - 16 DATED 25/01/2016

### HYDERABAD CIRCLE e-CIRCULARS

STAFF::MISCELLANEOUS RELIEF LOAN TO EMPLOYEES AFFECTED BY NATURAL CALAMITIES IN TAMILNADU,PONDICHERRY AND ANDHRA PRADESH
CirDo/HR/66/2015-16 DATED 22/01/2016

SCHEME OF DELEGATION OF FINANCIAL POWERS-2016 - DELEGATION OF FINANCIAL POWERS TO BRANCH ACCOUNTANTS FOR SANCTION OF GOLD LOANS
CDO / BPR/ 03 / 2015-16 DATED 29/01/2016




**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.